


చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

## విఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

- అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డిజిసిఎ దర్యాప్తు
- బ్యాలెన్స్ షీ, లాగ్ బుక్‌ను చెక చేయనున్న అధికారులు



2లో..

సంపుటి : 14 • సంచిక : 23 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 4 ఫిబ్రవరి 2026 • పేజీలు : 8 • వెల 2/-

# మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** ఇంతకాలం సహనంగా ఉన్నందు వల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర

మిగతా 2వ పేజీలో..



# రెండోరోజూ ఉభయసభల్లో గందరగోళం

- అమెరికాతో ట్రేడ్ డీల్‌పై చర్చకు పట్టు
- లోక్‌సభలో విపక్షాల ఆందోళనతో సభ వాయిదా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** ప్రతిపక్షాల నిరసనల మధ్య మంగళవారం లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తూ వెల్‌లోకి దూసుకువెళ్లడంతో గందరగోళం నెలకొంది. కొత్తగా ప్రకటించిన భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ వాయిదా తీర్మానం సమర్పించారు. దీనిపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకుని వచ్చారు. అయితే స్పీకర్ ఓం బిర్లా పదేపదే వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ జరగాల్సి ఉందన్నారు. చర్చల ద్వారానే సమ్యలకు పరిష్కారం



దక్కుతుందని అన్నారు. నినాదాలు, ఆందోళన సరికాదని అన్నారు. అయినా విపక్షం వెనక్కి తగ్గకపోవడంతో సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. ఇక వాయిదా తీర్మనంలో కెసి వేణుగోపాల్ పలు అంశాలు ప్రస్తావించారు. నివేదించిన ఒప్పందంలో గణనీయమైన ఆర్థిక, వ్యవసాయ, వ్యూహాత్మక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అధికారిక పకటన చేయలేదు అలాగే పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోలేదని అన్నారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో నిబంధనలు, షరతులు దేశ ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, అదేవిధంగా ప్రభుత్వం అన్ని వివరాలను పార్లమెంట్ మరియు దేశ ప్రజల ముందు ఉంచడం అత్యవసరం అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ అంశం ఆవశ్యకత, ప్రజాప్రాముఖ్యత దృష్ట్యా, ఈ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా తక్షణ చర్చకు అర్హత ఉందని పేర్కొన్నారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే స్వయంగా సోషల్‌మీడియా ద్వారా సోమవారం ప్రకటించారు. ఈ అంశంపై మంగళవారం పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభ,

మిగతా 2వ పేజీలో..

## రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

- ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి
- అమెరికాతో వాణిజ్య ఒప్పందపై అఖిలేశ్ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** భారత్ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందంతో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం దేశ రైతులకు తీవ్ర ద్రోహం చేసిందని ఆయన ఫైర్ అయ్యారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను తెరవడం.. దాదాపు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ద్రోహం చేసినట్లేనని ఆయన ఆరోపించారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'రైతులపై బిజెపి మళ్లీ దాడి చేసింది. ఈ ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. ఈ ఒప్పందం చేసుకోవాలని మీపై జరిగిన ఒత్తిడి ఏమిటి? అమెరికన్ వ్యవసాయోత్పత్తులు, ఆహార ధాన్యాలకు భారతదేశ మార్కెట్లను తెరవడం మన దేశ రైతులను మోసం చేయడమే. ఇప్పటికే దేశంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యానికి

మిగతా 2వ పేజీలో..

# తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం

- అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్
- కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని తీర్మానం

**అమరావతి,ఫిబ్రవరి 3: (చట్టం) న్యూస్** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మూడు గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో సిట్ నివేదికపైనా చర్చ జరిగింది. ఆ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు సిట్ సిఫార్సు చేసిందని అభిప్రాయపడింది. సిట్ విచారణ, ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. ఈ మూడింటిపై అధ్యయనం చేసి వాస్తవాల సమర్పణకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు నమోదు చేయలేదనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్ నివేదికలోని లోపాలను సరిచేసి, అసలు సూత్రధారులను కనుగొనేందుకు కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. అప్పట్లో పర్చేస్ కమిటీకి సభ్యులు కాని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారని సీఎం చంద్రబాబుకు మంత్రులు వివరించారు. అయితే, ఆనాడు కమిటీ సభ్యులుగా ఉన్న తనను, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పిలవలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. రసాయనాల మిశ్రమం కలిసిన లడ్డూలను అయోధ్యకు కూడా పంపారని కేబినెట్‌లో అధికారులు పేర్కొన్నారు. నెయ్యి టెండర్ నిబంధనలను మార్చడంపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఫేక్ డాక్యుమెంట్లతో

మిగతా 2వ పేజీలో..



## వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

- గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయం
- ఒప్పందాన్ని స్వాగతించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఒక చారిత్రక మైలు రాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18శాతంకు తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటోందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని చంద్రబాబు

మిగతా 2వ పేజీలో..

## కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

- కల్తీ సంగతి తెలిసీ మౌన్గా వైకాపా పాలకులు
- సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు
- కేబినేట్ వివరాలను వెల్లడించిన మంత్రులు



**అమరావతి,ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు

మిగతా 2వ పేజీలో..

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

### ఉచితాలను ప్రకటించడానికి కాదు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్–2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన

మిగతా 2వ పేజీలో..

## సంయమనంతో టిడిపి కార్యకర్తలు

- రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా బాబు కంట్రోల్
- వైసిపి ఉచ్చులో పడకుండా చూసుకుంటున్నాం
- హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి,ఫిబ్రవరి 3 (చట్టం) న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తు చేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా

మిగతా 2వ పేజీలో..

# విఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకో నున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది.

కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45చీఖీ విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45చీఖీ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అ÷-దదెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు. అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45చీఖీ విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

# కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు


మొదటి పేజి తరువాయి..
అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. సీఎఫ్‌టీఆర్ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలని అన్నారు. కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే అన్నారు. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐకి అప్పటి ఈవో పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శకత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. హిందూధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైకాపా చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు.

# టిడ్కో కాలనీలో మొబైల్ నెట్‌వర్క్ సమస్య త్వరలో పరిష్కారమవుతుందని ఆశ

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 3 :**
గుడివాడ నియోజకవర్గం, కృష్ణా జిల్లా పరిధిలోని టిడ్కో కాలనీలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యపై బైఎస్ఎస్ భూమిపుత్ర కిసాన్ వాహిని జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు కేంద్ర టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేయగా, దీనికి సంబంధించి శాఖ నుంచి అధికారిక సమాధానం అందింది.

టెలికాం సేవా సంస్థల నివేదిక ప్రకారం టిడ్కో కాలనీ ప్రాంతం ప్రస్తుతం వోడాఫోన్ ఐడియా (వి ఐ ఎల్) సంస్థ 4జీ నెట్‌వర్క్ పరిధిలో ఉందని, అయితే సమీప మొబైల్ టవర్ కాలనీకి సుమారు 1.1 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు తెలియజేశారు. అలాగే రిలయన్స్ జియో ఇన్ఫోకాం లిమిటెడ్ సంస్థ టిడ్కో కాలనీ పరిధిలోనే కొత్త మొబైల్ టవర్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదన చేసినట్లు, దీనికి సంబంధించి టిడ్కో అధికారుల అనుమతులు పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర టెలికాం శాఖ పేర్కొంది. టిడ్కో కాలనీలో సుమారు 8,000 మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్ సమస్యల కారణంగా విద్యార్థులు, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ఫోన్ కాల్స్ సరిగా కలగకపోవడం, ఇంటర్నెట్ సదుపాయం బలహీనంగా ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.




Dear Sir,

With reference to the MoC PG case dated 03.01.2026 on the above-mentioned subject, As reported by Telecom Service Providers the mobile network coverage status is as follows:

1. The village is covered with 4G network services of M/s Vodafone Idea Limited (VIL), with the nearest mobile tower located at a distance of approximately 1.1 km from the TIDCO Colony.
2. M/s Reliance Jio Infocomm Limited (RJIL) has proposed to install a mobile tower within the colony. As informed by RJIL, the proposal is awaiting permission from the TIDCO authorities.

regards
V K Durga Prasadu
ADET(C-EMR)
DoT, APLSA
Vijayawada


ఈ నేపథ్యంలో టిడ్కో అధికారులు మరియు టెలికాం సంస్థలు సమన్వయం చేసుకొని, జియో ప్రతిపాదించిన మొబైల్ టవర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేసి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నామని మద్దిశెట్టి సామేలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం మరియు టెలికాం శాఖ సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో, గుడివాడ టిడ్కో కాలనీ ప్రజలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం అని ఆయన తెలిపారు.

--- మద్దిశెట్టి సామేలు
జాతీయ అధ్యక్షులు
బి వై ఎస్ ఎస్ భూమిపుత్ర కిసాన్ వాహిని

# గ్రామ కమిటీలు బాగా పనిచేయాలి.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి చాములూరు రాజగోపాల్



**నార్పల ఫిబ్రవరి 3, (చట్టం) న్యూస్ :** వైయస్సారకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ గారి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి గారి సూచనలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ గారి ఆధ్వర్యంలో నార్పల మండలం సిద్ధిరాచర్ల గ్రామమునందు అడ్వైజర్ నడిమి దొడ్డి లక్ష్మి రెడ్డి అధ్యక్షతన.మంగళవారం గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చాములు రాజగోపాల్ హాజరై వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు బాగా చురుగ్గా పనిచేయాలని అన్నారు అదేవిధంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలుపనులను ప్రజలకు తెలియజేసి 2029 ఎన్నికల్లో తిరిగి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని అఖండ మెజార్టీతోగెలిపించే విధంగా పనిచేయాలన్నారు అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పరిపాలన జరుగుతుందన్నారు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుజిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ సిద్దిరాచర్ల సర్పంచ్ సాకే రామాంజనేయులు ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి శంకర్ యాదవ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ పల్లె రవీంద్రారెడ్డి గొల్లపల్లి సూరప్ప శాంతానంద రెడ్డి కోడి మూర్తి నారాయణస్వామి సిద్రాచార్ల (కొట్టాల) దాసయ్య నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

# సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

మొదటి పేజి తరువాయి..
కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# సంయమనంతో టిడిపి కార్యకర్తలు

మొదటి పేజి తరువాయి..
నియంత్రిం చామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన సమయంలో హితబోధ చేసిన నాయకుడు చంద్రబాబు అని అనిత కొనియాడారు. గతంలో 'బోసు డీకే' అనే పదానికి బూతు సృష్టించి టీడీపీ కార్యాలయంపై జగన్ దాడి చేయించారని గుర్తుచేశారు. ఆ పదానికే తన కార్యకర్తలకు బీపీలు వచ్చాయని జగన్ సమర్థించుకున్నారని మంత్రి తెలిపారు. వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో దూషిస్తుంటే కూడా తమ అధినేత ఇప్పటికీ సంయమనం పాటించమని సూచిస్తున్నారని హోంమంత్రి అన్నారు. హింసను, విధ్వంసాన్ని ప్రోత్సహించి ప్రజలను జగన్ భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. బూతులు, హింసాత్మక చర్యలతో వైసీపీ నేతలను ప్రోత్సహించారే తప్ప ఏనాడైనా తప్పని చెప్పారా అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఒక క్రిమినల్ ఆలోచనా విధానాలను, విజనరీ ఆలోచనలను అర్థం చేసుకున్నారని అన్నారు. క్రిమినల్ ఆలోచనలతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేయాలనే ఆలోచన రావాలంటేనే భయపడేలా రాజకీయ రౌడీలకు పోలీసు ట్రీట్మెంట్ ఇస్తామని మంత్రి అనిత వార్నింగ్ ఇచ్చారు.

# స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ

**నార్పల ఫిబ్రవరి 3, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాంధీ సర్కిల్ వరకు స్పర్శ కుష్ట వ్యాధి ర్యాలీ కార్యక్రమం డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు మరియు దీని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు కుష్టి వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే కనుగొనుటకు పూర్తి కృషి చేస్తున్నామని ఈ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వనరులను వినియోగించుకుంటూ ఇదే సమయంలో కుష్టి వ్యాధి సోకిన వారి పట్ల మేము ఎలాంటి వివక్షత ప్రదర్శించము ఇతరులు కూడా అలాంటి వివక్షత ప్రదర్శించటాన్ని అంగీకరించము మేము విడిగాను సమిష్టిగాను కృషిచేసి పూజ్యబాపూజీ ఆశించినట్లుగా సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తులు పట్ల ఉన్న వివక్షను చిన్న చూపును తొలగించి వారిని ప్రధాన జనజీవన స్రవంతిలో తీసుకోవడానికి అన్ని విధాల కృషి



చేస్తున్నామని తెలియజేశారు అదేవిధంగా గాంధీ సర్కిల్ నందు ప్రతిజ్ఞ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు



పీహెచ్ఎన్ జైనవి సూపర్వైజర్ అక్కులప్ప సి.కే రాముడు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# మన సహనమే విజయానికి బాట

మొదటి పేజి తరువాయి..
మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

# రెండోరోజూ ఉభయసభల్లో గందరగోళం

మొదటి పేజి తరువాయి..
రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యులు ఇటీవల యూరోపియన్ యూనియన్‌తో, తాజాగా అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలపై చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాజ్యసభలో ఈ ఒప్పందాలపై జైరాం రమేష్ చర్చకు లేవనెత్తరు. ఈ విషయంపై రాజ్యసభ స్పీకర్ సి.పి రాధాకృష్ణన్ స్పందించి.. తరువాత చర్చిస్తామని చెప్పి.. సభను మధ్యాహ్నం 12 వరకువాయిదా వేశారు. లోకసభలోనూ ఇదే తీరు నెలకొనడంతో.. దిగువ సభ కూడా మధ్యాహ్ననికి వాయిదా పడింది. ఇకపోతే మాజీ ఆర్మీ జనరల్ ఎంఎం.నరవణెకి చెందిన ఒక పుస్తకం నుడి కొన్ని అంశాలను ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సోమవారం లేవనెత్తిన సంగతి తెలిసిందే. నవరణె ప్రచురించని పుస్తకం నుండి కొన్ని కోట్‌లను ఉపయోగించి కాంగ్రెస్ పార్టీపై తేజస్వీ సూర్య చేసిన ఆరోపణలకు ప్రతిస్పందించేందుకు రాహుల్‌గాంధీ యత్నించారు. ఆయనకు అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడంలో సభలో గందరగోళం నెలకోంది. దీంతో లోక్‌సభ మధ్యాహ్ననికి వాయిదా పడింది.మరోవైపు కాంగ్రెస్ నేతలు పార్లమెంటరీ పార్టీ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష, అధికార పక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో ఇకపై పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన ప్రశ్నలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు.

# రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

మొదటి పేజి తరువాయి..
ముందే బిజెపి సభ్యులు, వారి మిత్రపక్షాలు విదేశీయుల ఏజెంట్లుగా ఉన్నారు. నేటికీ వారు విదేశీ ఏజెంట్లుగానే ఉన్నారు. బిజెపి సభ్యులు, వారి మిత్రులు పదేపదే స్వావలంబన, స్వదేశీ గురించి మాట్లాడతారు. అలాంటిది.. దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసినందుకు, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు వారు ఎంత కమిషన్ సంపాదించారో ప్రజల్లోకి వెళ్లి చెప్పాలి' అని ఎక్స్ పోస్టులో అఖిలేష్ నిలదీశారు. అలాగే బిజెపి అనుసరిస్తున్న విధానాలు రైతులపై మాత్రమే కాకుండా దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలపై కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తుల నుండి లాభాలు ఆర్జించడానికి దారితీస్తుంది. దీనివల్ల కొత్తగా మధ్యవర్తులు ఆవిర్భవిస్తారు. ఫలితంగా అన్ని ఆహార పానీయాలు మరింత ఖరీదవుతాయి. అదే సమయంలో బిజెపీ ఈ కంపెనీల నుండి విరాళాలను కూడా సేకరిస్తుంది. దీనివలన ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. క్రమంగా ఇది మన రైతుల వ్యవసాయాన్ని, వారి ఆదాయాన్ని తగ్గిస్తుంది. వారి భూమిని ధనవంతులకు, కార్పొరేషన్లకు అమ్మవలసి వస్తుంది. భూమిని స్వాధీనం చేసుకోవమే బిజెపి, వారి మిత్ర పక్షాల అంతిమ లక్ష్యం అని అఖిలేష్ ఎక్స్‌లో తీవ్రంగా విమర్శించారు.

# వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

మొదటి పేజి తరువాయి..
పేర్కొన్నారు.భారత్ – అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి..
టెండర్ దక్కించుకున్నారని, టెండర్ నిబంధనలను మార్చినప్పటికీ ఈఓగా ఉన్న సింఘాల్ అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై పలువురు మంత్రులు ప్రశ్నలు లేవనెత్తారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నివేదికలో నెయ్యి కల్తీ జరిగిందని నివేదిక వచ్చినా పట్టించుకోకపోవడంపై చర్చించారు. అప్పటి అధికారులు బాలాజీ, సుబ్రహ్మణ్యం దానిని పక్కన పెట్టారని నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌డీడీబీ నివేదికలో యానిమల్ ఫ్యాట్ ఉందని తేలిందని, అదే విషయాన్ని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రులు తెలిపారు. సిట్ నివేదికలో కొంతమంది పేర్లు పేర్కొన్నప్పటికీ, చివరి ఫైడింగ్స్‌లో వాటిని పేర్కొనకపోవడంపై చర్చ జరిగింది. ఈ లోపాలన్నింటిపై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ నివేదికను సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించింది. టెండర్ పక్రియలో లోపాలపై దృష్టి సారించాలని కమిటీకి మంత్రిమండలి సూచించింది. సహకార డెయిరీలను పక్కన పెట్టేందుకు పథకం రూపొందించారని కేబినెట్ పేర్కొంది. సహకార డెయిరీలను పక్కన పెట్టడం ద్వారా బోగస్ డెయిరీలను రంగంలోకి తీసుకువచ్చారని అధికారులు వివరించారు. దీనిపైనా ఎంక్వైరీ కమిటీ దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. అడ్వకేట్ జనరల్, సీనియర్ అధికారుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి పాత్ర గురించి సిట్ నివేదికలో ఏమైనా పేర్కొన్నారా? అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఛార్జ్‌షీట్‌లో యానిమల్ ఫ్యాట్ ఉందని పేర్కొన్నారా? అని కూడా పవన్ అడిగారు. ఛార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో స్పష్టంగా పేర్కొన్నారని పవన్‌కు చెప్పారు అధికారులు. అసలు సూత్రధారులను వెంటనే తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. సిట్ నివేదికలో లోపాలు ఉన్నాయని, అసలు సూత్రధారులను బయటకు తీసుకురాలేకపోయిందని మంత్రులు పేర్కొన్నారు. అందువల్ల వెంటనే అసలు సూత్రధారులపై ఫోకస్ పెట్టాలని మంత్రులు చెప్పారు. ఈ విషయాలను బహిర్గతం చేసేందుకే కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించామని ముఖ్యమంత్రి తెలిపారు. నివేదిక వచ్చిన వెంటనే ఎవరిపై చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నడి రోడ్డుపై బర్త్ డే పార్టీ... తల్వార్‌తో హంగామా.... యువకులపై దాడి, 9 మంది యువకుల అరెస్టు...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 3 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి గారు తెలిపిన వివరాల ప్రకారం, నడి రోడ్డుపై బర్త్ డే పార్టీ చేసుకోవడమే కాకుండా కారుపైకి ఎక్కి తల్వార్ తో కేకును కట్ చేసి హంగామా చేసిన రౌడీ బ్యాచ్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. శాంతి భద్రతాలకు విఘాతం కల్గించే విధంగా వ్యవహరించిన బర్త్ డే పార్టీ బ్యాచ్ ఇద్దరిపై విచక్షణా రహితంగా దాడి చేసి డబ్బులు లాక్కుని మొబైల్ ఫోన్లు కూడా తీసుకున్నారని ఫిర్యాదు అందడంతో నిందితులను గుర్తించి పట్టుకోవడం జరిగింది. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి హనుమాన్ నగర్ లో జనవరి 31 అర్ధరాత్రి 12 గంటల సమయంలో నడి రోడ్డుపై ఓ మైనర్ కు సంబంధించిన బర్త్ డే పార్టీ జరుపుకుంటున్నారు. కారుపైకి ఎక్కి కేక్ ను తల్వార్ తో కట్ చేయడంతో పాటు బాణాసంచా కాలుస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదే సమయంలో రేకుర్తిలోని సమ్మక్క సారలక్క జాతరలో వేసిన



టెంట్లను ఓ వాహనంలో డి యుగంధర్, చరణ్ లు అక్కడే ఉన్న టెంట్ హౌజ్ కు తీసుకుని వచ్చారు. వాహనంలోని టెంట్లను దింపుతుండగా బర్త్ డే జరుపుకుంటున్న వారిని చూడడం జరిగింది. బర్త్ డ్ బ్యాచ్ టెంట్ హౌజ్ వద్ద ఉన్న వీరిని గమనించి బూతులు తిడుతూ చరణ్ పై దాడికి పూనుకున్నారు. బూతులు తిడుతూ పిడిగిద్దులు గుద్దుతూ విచక్షణ మరిచిన వారిని నియంత్రించేందుకు ప్రయత్నించిన యుగంధర్ పై కర్రలు, బండలతో దాడి చేశారు. అంతేకాకుండా ఎన్ని తమ వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని లేనట్లయితే చంపుతామని బెదిరించడంతో చరణ్ వద్ద ఉన్న రూ. 2 వేలు, మొబైల్ ఫోన్ వారికి అప్పగించినాడు. యుగంధర్ కూడా తన వద్ద ఉన్న మొబైల్ ఫోనును ఇవ్వడా దానిని నేలకేసి కొట్టారు. ఇదే సమయంలో అటుగా వెలుతున్న స్థానికులు బర్త్ డే బ్యాచ్ ను చెదరగొట్టి బాధితులను ఆసుపత్రికి పంపించినారు. తమ వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్ల విలువ రూ. 40 వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న తరువా నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.. వీరిలో ముగ్గురు మేజర్లు వాలకుంట్ల అజయ్, ముక్కెర విఘ్నేష్, గుంజ రంజిత్ లను అరెస్ట్ చేశామని, నిందితుల్లో ఆరుగురు మైనర్లు ఉన్నారని సీఐ వివరించారు.

# ఎక్సైజ్, ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన

**సంగారెడ్డి జిల్లా బ్యూరో చట్టం న్యూస్ :** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై డీజీపీ గారి దృశ్య సమీక్ష రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి, ఐపీఎస్., గారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ గారు జిల్లాలోని పోలీస్ అధికారులతో కలిసి దృశ్య సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ గారు మాట్లాడుతూ... నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వారు, రౌడీషీటర్లను సత్ ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల, పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్




రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై కూడా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ ఁ మున్సిపల్ ఎన్నికల చట్టాలపై లీగల్ రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు గారిచే పోలీసు అధికారులకు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు.
ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు సంబంధించిన నేరాలపై కఠినంగా వ్యవహరించాలని,



ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. చట్ట పరిధిలోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎన్నికల స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎలెక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఎలెక్షన్ సెల్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9 వ వార్డ్ ప్రజలే నా బలగం నాబలం

## తుపాకుల మినా సునీల్ కుమార్

ఇంటింటప్రచారం ఎన్నికలజోరుకాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి తుపాకుల మినా సునీల్ కుమార్ గారికి చేతు గుర్తుకు ఒటేసి గెలిపించండి హామీలు ఇవ్వడం కాదు వార్డ్ ప్రజలకు చెప్పింది చేసించుపిస్తా మాటలు చెప్పే రాజకీయం కాదు మన కాంగ్రెస్ మన వార్డ్ లో ఏ సమస్య ఉన్న చేస్తా అనీ మాట ఇస్తున్న నన్ను గెల్పిస్తారని కోరుకుంటూ 9వ వార్డ్ మినా తుపాకులసునీల్ కుమార్ ఇంటింటా ప్రచారం ఎన్నికల జోరు కాంగ్రెస్

**అందోల్ మండల్ ప్రతినిధి ఫిబ్రవరి 3 (చట్టం)న్యూస్ :** ఆందోల్ -జోగిపేటమున్సిపాలిటీలో( 9)వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ ఇంటింటికి వెళ్లి"చేయి" గుర్తుకే ఓటు వేయాలని వార్డులో కలియ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించుకుంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యడ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు"శ్రీ దామోదర రాజనర్సింహ"సార్ గారు ఆందోల్ -జోగిపేటలో ఎన్నో కోట్ల రూపాయల పనులను చేపడుతున్న సంగతి మీ అందరికీ తెలిసిందే అందోల్ -జోగిపేట మున్సిపాలిటీ ఇంకా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ





అధికారంలో ఉంది. అలాగే మన ఆందోల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మన ప్రియతమా మంత్రివర్యులు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన(20) మంది అభ్యర్థులను మంది గెలిపించుకుంటేఆందోల్- జోగిపేటలో ఉన్న( 20) వార్డులు అభివృద్ధి చెందుతాయని ఓటర్లుకు ప్రజలు వివరిస్తూ అందరూ ఆలోచించి అభివృద్ధి ప్రదాత మన నాయకులకి కానుకగా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించగలరని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో:-తుపాకుల సునీల్ కుమార్, శేఖర్, కన్నా అనిల్ రాజ్, పుట్నాల బాలరాజ్, అప్సర్,రామచందర్, ప్రణీత్,రాజు,మహేష్ సుధాకర్, మహబూబ్, అలీఖాన్,కరీనా,ఆస్మా వినోద,చంద్రకళ తదితర వార్డుకు సంబంధించిన పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో ఇంటింట ప్రచారం

- బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శిరీష నరేష్
- ఓటు వేసి గెలిపించాలని అభ్యర్ధన



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ,ఫిబ్రవరి 3, చట్టం న్యూస్,:** మరిపెడ: మున్సిపాలిటీలో జోరు అందుకున్న ప్రచారాలు మరిపెడ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శిరీష నరేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించి అమూల్యమైన ఓటు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను వివరిస్తూ బాకీ కార్డు ఇచ్చారు. మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్




**; బోయిన్ పల్లి మండలం / ఫిబ్రవరి 3 ,( చట్టం న్యూస్ ) :** ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు, యువత కి ఉపయోగపడే విధంగా గ్రౌండ్ లో మట్టి పోసి చదును చేసి మైదానాన్ని సుందరికరణ చేయిస్తున్న గ్రామ సర్పంచ్ నల్ల. మోహన్ , గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువత ముందు ముందు జరిగే పోలిస్ రిక్రూట్మెంట్, పారామిలిటరీ బలగాల్లో ఉండే SSC GD (CISF, CRPF,BSF, ITBP, SSB, DELHI POLICE, ETC....) వాటికి గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేసే విధంగా గ్రౌండ్ ని సుందరికరిస్తున్న సర్పంచ్ కీ గ్రామ యువత కృతజ్ఞతలు తెలిజేశారు.

# పసుమర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం






**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 3 :** ఖమ్మం జనవరి 2026ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పసుమర్తి రామ్మోహన్రావు రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక 36వ డివిజన్లోని దేవాలయం వద్ద సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ 36వ డివిజన్లోని ప్రజలు సహాయ సహకారాలతో డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వారందరి రుణం తీర్చుకోలేనిదని ఇలా వివాహ వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ ప్రజలతో కలిసి భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డైరెక్టర్ తక్షణ మాజీ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు విచ్చేసి రామ్మోహన్ రావు. సేవా కార్యక్రమానికి అభినందనలు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గోళ్ల రాధాకృష్ణమూర్తి మాశెట్టి వరప్రసాద్ రీజియన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు జోన్ చైర్మన్ వేమిశెట్టి మోహన్ దాస్ రీజియన్ సెక్రటరీ బుర్లె పుల్లారావు వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు సెక్రటరీ వెచ్చ కృష్ణ ప్రసాద్ కోశాధికారి బూర్గుల జస్వంత్ వాసవి క్లబ్ గాంధీ చౌక్ , ఖమ్మం అధ్యక్షరాలు బోనగిరి సురేఖ సెక్రటరీ వేముల లత కోశాధికారి లక్ష్మీ భవాని మరియు ఆత్మకూరు వెంకట రామారావు .ఆకుల సతీష్. మామిడాల వెంకటేశ్వర్లు. తాళ్లూరి శైలజ వెలిశాల అశ్విని ధన్నారపు వాసవి. శ్రీదేవి మరియు 36వ డివిజన్ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ ను కలిసిన శ్రీ ఆలం వెంకట నరసా నాయుడు గారు.



**నార్పల ఫిబ్రవరి 3, (చట్టం) న్యూస్ :** క్రూరమృగం దాడిలో బొందలవాడ గ్రామము లో నిన్న ఒక్కరోజే ముగ్గురు రైతులు గాయపడ్డారని, ఇప్పటివరకు దాని ఆచూకీ తెలియకపోవడంతో బొందలవాడ గ్రామ రైతులే కాకుండా పరిసర గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని వీలైనంత త్వరగా ఆ మృగాన్ని కనిపెట్టి బంధించి,రైతులను ప్రజలను కాపాడాలని బొందలవాడ పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులుతో కలిసి ఐఖీూ శివరామ్ ని ఆలం వెంకట నరసా నాయుడు, బొందలవాడ పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తో కలిసి వారి కార్యాలయం లో వినతిపత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఐఖీూ గారు అటవీ శాఖ నుండి తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రస్తుతము తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారని ప్రజలు ధైర్యంగా,అప్రమంతంగా ఉండాలని తెలియజేసారు.ప్రజలను అప్రమత్రత చెయ్యడం లో బొందలవాడ గ్రామ పంచాయతీ వారి చొరువను ఐఖీూ గారు అభినందించారు.

# నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు.



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 3 :** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో రాయిగూడెం గ్రామంలో నూతనంగా 10లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణనికి గ్రామ సర్పంచ్ బోయిన వేణు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ సెక్రెటరీ హనుమంతరావు నంబూరీ రామారావు బైరు లక్ష్మీనారాయణ కాలింగి వెంకన్న బోయిన కృష్ణయ్య తీగ రామయ్య బోయిన బ్రహ్మం శీతల వెంకటేశ్వర్లు కాలింగ్ వీరబాబు మేకల మాధవి ఎన్నబోయిన నాగరాజు లక్క నాగరాజు వెన్నబోయిన నాగరాజు యేసు రత్నం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 3వ వార్డు కాంగ్రెస్ అబ్యర్థి గా మర్రి అరుణ కుమార్

## మద్దతుగా బత్తిని మౌనిక నామినేషన్ ఉపసంహరణ



**అందోల్ మండల్ ప్రతినిధి ఫిబ్రవరి 3 (చట్టం)న్యూస్ :** అందోల్--జోగిపేట్ మున్సిపల్ ఎన్నికలలో మూడో వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బత్తిని మౌనిక మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆమె పోటీ నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మర్రి అరుణ కుమార్ కి పూర్తిస్థాయి మద్దతు ప్రకటించి, ఆయన విజయానికి కృషి చేస్తానని తెలియజేశారు.బత్తిని మౌనిక తనకు మద్దతు తెలిపినందుకు అభ్యర్థిని అరుణ కుమార్ ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురోత్తమ్ రెడ్డి, పెంద్యాల రాములు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి ఆశీస్సులతో 3వ వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మర్రి అరుణ కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మర్రి అరుణ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు సదాశివుడు, కుమార్, అవినాష్, సతీష్, ప్రశాంత్, శివకుమార్, వెంకటేష్, సంతోష్, జోగినాథ్, చాపల మహేష్, ఎల్లప్ప, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.ద

# నన్ను గెలిపిస్తే 12 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## ఇండిపెండెంట్ అభ్యర్థిగా గంట్ల గౌతమ్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 3, చట్టం న్యూస్, :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని 12 వార్డులో బలపరిచిన అభ్యర్థిగా గంట్ల గౌతంరెడ్డి ఆయన యువకులతో కలిసి మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, డ్రైనేజీ సమస్యలు,తాగునీటి కొరత,రహదారుల దుస్థితి వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన ఆవేదనను ఆయన శ్రద్ధగా విన్నారు.వార్డు ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురవుతోంది.గెలిచిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా నిరంతరం పనిచేస్తాను అని తెలిపారు. ప్రజలు ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్యకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరైన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

## అయితుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికహర పదార్థాల పంపిణీ.





**పెగడపల్లి, ఫిబ్రవరి 03 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం పౌష్టికాహార పదార్థాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు కోడిగుడ్లు, బాలమృతము, పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతూ పౌష్టికాహారం పై గ్రామ ప్రజలకు అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల అంజమ్మ- మల్లయ్య , ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి, అంగన్వాడీ టీచర్ ఇంచార్జ్ మీర్యాని , ఆయా, సఫియా బేగం పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ ఉద్యోగాలలో తేజస్ విద్యార్థుల సత్తా

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఫిబ్రవరి 3,( చట్టం బ్యూరో) :** డిఫెన్స్ ఉద్యోగాలలో కరీంనగర్ లోని తేజస్ కళాశాల విద్యార్థులు 30 ఉద్యోగాలు సాధించారు. ఇందులో 15 మంది విద్యార్థులు ఇండియన్ నేవీ సీనియర్ సెకండరీ రిక్రూట్మెంట్లో ఉద్యోగాలు సాధించారు. మరో 15 మంది ఎస్ ఎస్ సి జిడిలో ఉద్యోగులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ సతీష్ రావు తెలిపారు. హైదరాబాదులోని శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. శ్రీ చైతన్య హైదరాబాద్ వారి ప్యాకాలిటితో క్లాసులు నిర్వహిస్తున్నామని స్టడీ హావర్ ఎగ్జామ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్యమా? రౌడీ రాజ్యమా?

- **ఓటమి భయంతోనే కిడ్నాప్ పర్వం.. ప్రతిపక్షాల పిరికిపంద చర్య.**
- **టైం దాటాక అభ్యర్థి మాయం.. ఇది ప్రజాస్వామ్య ఖూనీ కాదా?**
- **దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోండి.. కిడ్నాపులు కాదు!**
- **కూటమి కుట్రలు సాగవు.. ఆ అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించాలి.**
- **నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బీజేపీ అభ్యర్థి కిడ్నాప్**
- **కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం.**



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) ఫిబ్రవరి 03.:** ఓటమి భయంతో ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కిడ్నాప్ రాజకీయాలకు తెరలేపాయని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్, తోక పార్టీలైన కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై బీజేపీని ఎదుర్కోలేక నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో భారతీయ జనతా పార్టీ తరపున నిలబడిన అభ్యర్థిని, నామినేషన్ల ఉపసంహరణ గడువు (మధ్యాహ్నం 3 గంటలు) ముగిసిన తర్వాత ప్రత్యర్థి పార్టీల నాయకులు బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని నెల్లూరి ఆరోపించారు. మా నాయకుల సమక్షంలో ఉన్న అభ్యర్థిని టైం దాటిన తర్వాత ఎత్తుకెళ్లడం రౌడీ రాజ్యానికి నిదర్శనమన్నారు. కుటుంబ సభ్యులను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి విత్ డ్రా చేయించుకోవాలని చూడటం హేయమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు.

**దమ్ముంటే ప్రజల్లో తేల్చుకోండి..**

"మీకు దమ్ముంటే ప్రజాస్వామ్యయుతంగా ప్రజల దగ్గరికి వెళ్లి, వారి ఆశీర్వాదంతో గెలవాలి తప్ప.. ఇలా అభ్యర్థులను కిడ్నాప్ చేసి కాదు," అని నెల్లూరి సవాల్ విసిరారు. నైతికంగా బీజేపీ ఇక్కడ గెలిచిందని, అభ్యర్థులను మాయం చేసినంత మాత్రాన ప్రజాభిమానాన్ని మాయం చేయలేరని స్పష్టం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే బీజేపీ కార్యకర్తలు ఇటువంటి బెదిరింపులకు లొంగరని హెచ్చరించారు.

**ఎన్నికల సంఘానికి ఫిర్యాదు..**

ఈ ఘటనపై పోలీసులకు , రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నాప్‌కు పాల్పడిన పార్టీ అభ్యర్థిని తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును, పోటీ చేసే హక్కును కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని, దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థులు గెలుస్తున్నారనే భయంతోనే కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్‌లు ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని, రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు.

బిజెపి రాష్ట్ర నాయకులు, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్ అధికారం చేతిలో ఉందని విర్రవీగితే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇలాంటి గూండాయిజాన్ని ఖమ్మం ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. అభ్యర్థులను మాయం చేయగలరేమో గానీ, ఓటర్ల మనసులో ఉన్న బీజేపీని తొలగించలేరని సవాల్ విసిరారు. కిడ్నాప్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, అక్రమాలకు పాల్పడిన అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించే వరకు ఎన్నికల సంఘం వద్ద, న్యాయస్థానాల్లో పోరాటం చేస్తామని అన్నారు.

మీడియా సమావేశంలో ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నున్న రవికుమార్, ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల కన్వీనర్ నగరికంటి వీరభద్రం , కోకన్వీనర్లు రవి రాథోడ్,రజిని రెడ్డి, జిల్లా కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు కోటమ్మర్తి సుదర్శన్, సాగర్, శాసనాల సాయిరాం, ధాన్య నాయక్ , నున్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీజి జిల్లా డైరీని ఆవిష్కరించిన ఐపీఎస్ సునీల్ దత్





**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 3 :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా డైరీ ని జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మంగళవారం సునీల్ దత్ ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మంగారికి ,మరియు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామనుజం కి, అడిషనల్ డీసీపీ లా ఉఆర్డర్ ప్రసాద్ రావు కి మరియు కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి చంద్రకళ మేడం కి మరియు సి ఐ స్వామి కిఅందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి నందు ప్రిన్సిపాల్ శ్రీమతి పరంజ్యోతి కి మరియు డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు వెంకటేశ్వర రెడ్డి వెంకన్న మరియు కళాశాల అధ్యాపకులు ఆచార్యులు అందరికీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా. టీ జిఒస్' రాష్ట్ర అధ్యక్షులు మరియు టీ జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు ఎఫ్ ఆర్ సి హెల్త్ కార్డుకు సి పీ ఎస్ కు సంబంధించిన అంశాల పురోగతిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్ జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హౌస్ బిల్డింగ్ కోపరేటివ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోటార్ దొంగల ముఠా అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 3 :** తిరుమలాయపాలెం మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో గత ఆరు నెలలుగా జరుగుతున్న మోటారు దొంగతనాలు... రైతులు తమ బావుల వద్ద ఏర్పాటు చేసుకున్న మోటార్లను అర్ధరాత్రి వేళల్లో దొంగల ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేయడం జరుగుతుంది. అట్టి నేరస్తులను మంగళవారం తిరుమలాయ పాలెం నందు కొక్కిరేణి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేయగా ఆటోలో మోటర్లు వేసుకుని వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి తనిఖీ చేస్తుండగా ఒకరు పరారీ కాగా మిగిలిన ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా తాము చేసిన నేరాన్ని అంగీకరించి తమ వద్ద దాచిపెట్టిన మోటార్లను స్వాధీన పరుచుకొని మరియు రెండు సెల్ ఫోన్లు ఒక ఆటో ను కూడా స్వాధీన పరుచుకోనైనది. అరెస్ట్ అయిన వారి పేర్లు ఈ క్రింది విధంగా బానోత్ సురేష్, బానోత్ సుమన్ వీరిద్దరు మరిపెడ మండలం, చోక్లా తండ గ్రామానికి చెందినవారు. కాగా పరారీలో ఉన్న వాడి పేరు గుగులోత్ నవీన్, బచ్చోడు తండా గ్రామానికి చెందిన వాడు. అట్టి నిందితుల నుండి 07 మోటార్లు, 1 ఆటో మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని వారిని ఈరోజు రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడం జరిగింది. కూచిపూడి జగదీష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తిరుమలాయపాలెం.

## బారాస అభ్యర్థులకు బీఫార్మలు అందజేత

### పురపాలక ఎన్నికల పోరులో బిఆర్ఎస్ జండా ఎగరాలి



**భూధాన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 3 (చట్టం ప్రతినిధి) :** పురపాలక ఎన్నికల పోరులో మాజీ ఎమ్మెల్యే పైళ్లా శేఖర్ రెడ్డి పిలుపు మేరకు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మున్సిపల్ ఎన్నికల కో ఆర్డి నేటర్స్ నంద్యాల దయాకర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు డా తుంగ బాలు కలిసి బీ ఫారంలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . పోచంపల్లి పురపాలక కేంద్రంలో గులాబీ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు . కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పాక వెంకటేష్ , పాటి సుధాకర్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ ,సీత శ్రవణ్ కుమార్ ,వేముల సుమన్ గౌడ్ ,చింతకింది కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

## వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అతికం మునిందర్ గౌడ్ ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 3 ,( చట్టం బ్యూరో ) :** తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అతికం మునిందర్ గౌడ్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చే ప్రతి పిలుపులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు సభ్యుల సంక్షేమ సంఘం నాయకులు నాగుల సాంబయ తదితరులు ఉన్నారు.

## భూదాన్ పోచంపల్లి పురపాలక పోరులో 40 మంది అభ్యర్థులు

**భూధాన్ పోచంపల్లి ; ఫిబ్రవరి 3 (చట్టం ప్రతినిధి) :** పురపాలక ఎన్నికల్లో భాగంగా నామ పత్రాల ఉపసంహరణ ఆయా పార్టీల బిఫారాలు అందజేత ప్రక్రియ మంగళవారంతో ముగిసింది . పట్టణంలో 13 వార్డులకు గాను, 84 మంది నాపత్రాలను దాకాలు చేయగా 44 మంది తమ నామపత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో 13 వార్డులకు గాను 40 మంది పోటీ చేయనున్నారు .

- 1వ వార్డులో గుండ్ల నవనీత (కాంగ్రెస్) , సన్న లలిత (బారాస), శ్రీరామ్ మంజుల (భాజపా)
- 2 వ వార్డులో కొండమడుగు ఎల్ల స్వామి ( కాంగ్రెస్ ) ,కొండమడుగు రవి, (బారాస ),కొండమడుగు ఉప్పలయ్య ( బాజాప)
- 3వ వార్డులో రావుల జంగయ్య (కాంగ్రెస్) , ఏనుగు జంగారెడ్డి (బారాస),
- 4 వ వార్డులో నల్ల నాగేశ్వర్ (కాంగ్రెస్ ) ,చెరుకు వెంకటేశం (భాజపా ) ,పెద్దల చక్రపాణి (బారాస),
- 5వ వార్డులో బాత్క లింగస్వామి (బారాస ) ,బాత్ క శంకర్ (కాంగ్రెస్), బడుగు శ్రీకాంత్ (భాజపా),
- 6వ వార్డులో గంజి జయమ్మ (కాంగ్రెస్ ) ,కర్నాటి వరలక్ష్మి (బారాస ) ,దోర్నాల సంగీత (భాజపా), కొంక లావణ్య ( స్వతంత్ర),
- 7 వ వార్డులో మంగళపల్లి లావణ్య (కాంగ్రెస్ ),రాపోలు కావ్య (బారాస ) ,సీత మానస (భాజపా),
- 8వ. వార్డులో దేవరాయ కుమార్ (కాంగ్రెస్) , దేవరాయ శివలింగం (బారాస),
- 9వ వార్డులో భోగ భానుమతి (కాంగ్రెస్) , జేల్ది అంజమ్మ (బారాస), వలందాస్ మాధవి (భాజపా),
- 10వ వార్డులో చేరాల లహరి ,(బారాస ) ,కొయ్యడ రజిని (కాంగ్రెస్ ) ,తంగెళ్ల అండాలు (భాజపా )
- 11వ వార్డులో కుడికాల రాశీ నరసింహ ( కాంగ్రెస్), కుడికాల అఖిల ( బారాస) , కొంగరి బాల నరసింహ (భాజపా )
- 12వ వార్డులో తడక వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) , గుండు మధు (బారాస), ఈడెం సాయి కృష్ణ (భాజపా)
- 13వ వార్డులో సురపల్లి రాధిక (కాంగ్రెస్ ) ,చింతకింది శ్వేత (బారాస ), చెరుకు నికిత (భాజపా)

## మేడారం జాతరతో ఖమ్మం ఆర్టీసీకి రూ.3.28 కోట్ల ఆదాయం



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 3 :** మేడారం సమ్మక్క--సారక్క జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఖమ్మం రీజియన్‌కు గణనీయమైన ఆదాయం లభించింది. ఈ జాతర ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా ఖమ్మం ఆర్టీసీకి మొత్తం రూ.3,28,39,181 ఆదాయం వచ్చినట్లు టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రిజినల్ మేనేజర్ సరి రామ్ వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఖమ్మం, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు డిపోల నుంచి మేడారంకు ప్రత్యేకంగా 214 బస్సు సర్వీసులు నడిపారు. ఈ బస్సులు మొత్తం 2040 ట్రిప్పులు నిర్వహించగా, 2,03,863 మంది భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా మేడారంకు చేరుకున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు ఆర్టీసీ సేవలను విస్తృతంగా వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులు, సిబ్బంది నియామకం, పర్యవేక్షణ చర్యలు చేపట్టడంతో జాతర కాలం మొత్తం ప్రయాణం సజావుగా సాగిందన్నారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## సాధన ఓ సాహస క్రీడ..!



భగవంతుని గద్దింపు...
నీ గెలుపుకు సంకేతం...
ఈ జీవితం ఆ పరమాత్మకే అంకితం...

నిప్పులపై నడక...
పాము పడగల కింద నిద్ర...
ఈ జీవితంలో అన్నీ అగ్నిపరీక్షలే...
అడుగడుగునా గండాలే అగ్నిగుండాలే...

తగిలే ప్రతి దెబ్బ...
తర్ఫీదునిచ్చే ఓ గుణపాఠం...
ఈ జీవితం మానని గాయాలమయం...

సమస్యల సర్పాలు...
నీ ధైర్యానికి పడగలు...
ఈ జీవితం ఒక సమరం ఒక సంబరం...

నేడు స్పృశిస్తే మట్టి...
అది రేపటి బంగారు తొట్టి...
ఈ జీవితం ఒక వైరాగ్యం ఒక వైభోగం...

కత్తుల బోను...
నీ కండ బలానికి పరీక్ష..
ఈ జీవితం ఒక విశ్వాసం ఒక వీరత్వం...

నేటి ముళ్ళ కంచే...
రేపటి పూలబాటకి నాంది...
ఈ జీవితం ఒక సాహసం ఒక సంకల్పం...

నేటి ఈ కన్నీటి కష్టాలన్నీ...
రేపు కురిసే కోటివరాల వర్షం కోసమే...
ఈ జీవితం ఒక వరం...ఒక సంబరం...

నిన్న అందక ఊరించిన ద్రాక్ష..
నేడు నీచేతిలో జారిన జామపండు...
ఈ జీవితంలో వీరులకేదక్కు విజయాలు..

నిన్న చేరాలనికున్న
ఆ ఉన్నత శిఖరం...
నేడు నీ పాదాల చెంతే...
ఈ జీవితంలో లక్ష్యసాధన ఓ సాహసక్రీడ..

కష్టాల 'కట్టె'ల్ని కాల్చెయ్...
ఓటమిని 'కొట్టి' పారెయ్...
విజయ సంపదను ఇంటికి 'తెచ్చె'య్!
ఈ జీవితానికిదే కదా ముత్యాలమూట...

రచన:
కవిరత్న,
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్.

చట్టం సాహితీ లోకం 95814 19999

## వాణి మహిమ పల్కు వారలెవరు



పంచచామరం::
ప్రజాపతిన్ భరించితీవు పాలనంబు సేయగా
రజోగుణంబు రాజ్యమేల రాజహంస నెక్కియున్
నిజానిజాలు నిగ్గుదేల్చ నిష్ఠ యోగమెంచియున్
సజావుగాను సాగిపోవు సత్వరూపి శారదా

తరలి::
వాణిపలుకు వీనులబడ వ్రాతురనుగు పద్యముల్
వాణిగరిమ నెన్ననెవరు వాణికి సరి యెవ్వరీ
రాణి యజునిపట్టమహిషి రాక్షసకుల భంజనిన్
బ్రాణులెపుడు నిల్పవలయు బ్రజ్ఞనెడద భారతిన్

శిఖరిణీ వృత్తం::
మనోధౌర్బల్యాంధుండను గనను నీ మానస కలా
ప నృత్యమ్ముల్ రాజిల్క పలుకులు నా పద్మభవు సృ
ష్టి నిర్మాణైకోత్సాహప్పుఁ దహతహల్ శిష్టులెరుగం
గ నీదృగ్జాలాంభోధీఁ బడునె వచోక్ష్మాసిరిఝరుల్

ధృవకోకిల(తరలం)::
విమల మానస పీఠమోపరి వెల్గుభారతి గీర్తనన్
శమదమమ్ముల సత్యశౌచపు శాంతి సౌధము లోపలన్
సమయపాలన మాచరించుచు శారదాంబను నిల్పి నా
మమత మల్లెల మాల గట్టెద మానినీ దయజూడుమా

మధ్యాక్కర
నడవడి కొరవడి మతపు నడత విడత విడతగను
బుడిబుడి నడకలు దెగడి పుడమికి తడబాటు నొదవ
గడువడి మనుగడ గడప గడప దాటి కనులు దెరచి
పడుపాట్లకు బుడమిపడతిపై జాలి పలుకొక టిమ్ము

అంబురుహం::
ఆమని తోపున బూచిన పుష్పపు హాస్యలాస్య మిదేమొకో
యేమని నీశుభవక్త్రము నెంతు నిదేమిహాయి మనోహరీ
గోమలమౌ శివరూపిణి గాథలు గోరు గోర్కుల కాశయాల్
బామరుడన్ క్షమభావ సరోజను భారతిన్ మతి నిల్పెదన్

లాక్షణి వృత్తం::
భారతి నెదదలిచెదు కవిత పరమ భాగవతులకొక సుమగృహమౌ
తీరగు పదములు మృదుమధుర ఝరులు దెట్టెల గదిపెడు మధుపములే
గోరినదిడు సురతరుహయ సుమణియు గోకరులయి నవనిధు లొసగన్
ఆరయ సనకసమునివరనుత నిగమాన్విత శుభచరణకు శరణుల్

చంద్రకళా వృత్తం::
పాపపుణ్యము లీ బ్రతుకున్ సంపన్నము జేయ మదోద్ధతుల్
గోపతాపములేల కలావాగ్ధోరణిఁగాన రహో నరుల్
రేపుమాపని దీపమునే దుర్నీతి హరించు విమూఢులన్
ఈ పరాత్పరి గావదొకో మీకెందుకు దుఃఖపరంపరల్

మధ్యాక్కర::
శాంతిమల్లెలనల్లి భక్తి శారదగళసీమ నేయ
గాంతి పుంజాల్వెల్లి విరయ గలిమి శుభములు వర్షింప
నింతలింతలు గాగ గైత కెంతయు నాహార్య మొదవ
జింతింతును సరస్వతినెద జిత్స్వరూపిని గలావాసి

మేఘవిస్ఫూర్జితం::
అహో రాత్రమ్ముల్ వేడెద బలుకులే యావహింపన్ బరీక్షన్
సహింపన్ నిర్భీతిన్ దలుప దలపుల్ సాహితీ ప్రౌఢిమన్ జే
ర్చి హింసింపన్ వ్రాయన్దరమె సిరినీరీతి వాక్రుచ్చ లేవో
మహావాణీ దేవీ మృదుమధుర సన్మంత్ర మాంగళ్య రూపీ

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం
రంగారెడ్డి
చరవాణి::9160297956

చట్టం సాహితీ లోకం 95814 19999

## ప్రజా యుద్ధ నౌక గద్దర్

(గాలిపటాలు ప్రక్రియలో...)



..... ఉద్యమ శిఖరం గద్దర్

1...అతని డప్పు శబ్దం వినిపిస్తే/
కోట్లాది ప్రజల హృదయ స్పందన /
ఆ స్వరం పేదల గుండెల్లో/
ఒక కొత్త శక్తి /
.....ఆ శక్తి ప్రజా కళాకారుడు గద్దర్/

2. హరిజనుల గిరిజనుల /
పీడిత జనం గొంతుక తానే/
విలక్షణ సాంస్కృతిక చరిత్రను సృష్టించి/
చైతన్య వంతమైన పాటను
..ఆయుధంగా మార్చుకున్న సాంస్కృతిక అక్షర సూర్యుడు గద్దర్/

3. గద్దర్ ఒక వ్యక్తి కాదు /
శక్తి కళాయుక్తి/
పేద ప్రజల గుండెచప్పుడు/
ఉద్యమ సూర్యుడు/
సాంస్కృతిక అక్షర చైతన్య గీతం/

4. పేదల దళితుల హక్కుల కోసం పోరాడిన అక్షర సింహం /
నిరంతరం జనం గుండెల్లో నిలిచే జనగేయాల వేదిక/
దోపిడి దొరల గుండెల్లో అగ్ని కెరటం/
జై తెలంగాణ జై జై తెలంగాణ వంటి పాటలు /
...తెలంగాణ ఉద్యమానికి ఊపిరి /

5. ప్రజల ఆకలి వేదనలో/
దైనందిన జీవితం నుంచి వచ్చిన నిట్టూర్పు/
ఊపిరి సెగలనుండి పుట్టిన పాటల పల్లవి/
చైతన్య పాటల తూటాల మాటల అగ్ని భావాల కెరటాలను ఎగరేసిన/...
...సాంస్కృతిక యోధుడు వీరుడు/

6 జనం కన్నీటి లోంచి /
కాలాన్ని ఎదిరించిఎగిసిపడే గుండెల సముద్ర తరంగాల అగ్ని జ్వాలలోంచి పుట్టిందిఅతని పాట/
పేదల ఊపిరి అలల మీద నడుస్తున్న కాలానికి చిరునామా అతని గొంతుక/
అతని మాట సముద్రంలోని కోట్లాది అలల చప్పుడు/


(31.1.2026 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం లో మమతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సందర్భంగా "గద్దర్ జాతీయ పురస్కారం"శంఖారావం వరల్డ్ ఫేమస్ కమాండెంట్ ఎస్పీ ఏపీఎస్ సి ఎఫ్ "కళా రత్న"కొండా నరసింహారావు, శ్రీశ్రీ కళావేదిక సీఈవో "కళారత్న" కత్తిమండ ప్రతాప్ , సంస్థ వ్యవస్థాపకులు కోరుకొండ జాన్ చేతుల మీదుగా స్వీకరించి సభలో చదివిన కవితలు)

నడక కవి, అక్షర ప్రవీణ
నల్లా నరసింహమూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
కురసాల వారి వీధి
అమలాపురం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501



చట్టం సాహితీ లోకం 95814 19999

## దేవలోక అప్సరస మేనక




అద్భుత అందాలరాశి, స్వర్గలోక నివాసి అప్సరస మేనక.
ఇంద్రుని ఆజ్ఞపై భువికి దిగివచ్చిన మెరుపు తీగె.
విశ్వామిత్రుని కఠిన తపస్సును భగ్నం చేసిన మాయావిని.
ఆమె అందచందాల ధాటికి ముని హృదయం కలవరపాటు చెందె.

ఆమె పాద గజ్జెల సవ్వడికి అడవి మొత్తం పులకించిపోయే.
ఆమె కళ్ళలోని కాంతికి మునీశ్వరుని తపోసెగలు చల్లారిపోయే.
తపో దీక్షను వీడి ముని విశ్వామిత్రుడు ఆమె వడిలో బందీయాయే.
ఇద్దరి కలయికతో శకుంతల వంటి అందమైన రూపానికి జన్మనొసగి తల్లియాయే.

కన్నబిడ్డనే అడవిలో విడిచి స్వర్గానికి పోయిన పరమ కఠినాత్మురాలు.
దేవతల కార్యసిద్ధికై ఆమె తన మనసుని రాయి చేసుకొనే.
శాపమో, వరమో తెలియని ఒక వింత బంధం ఆమెది.
ఆమె అందం వెనుక దాగి ఉన్నది ఒక తీరని వ్యధ.

స్వర్గానికి చేరిన పిదప ఎన్నడూ భువివైపు చూడని అప్సరస మేనక.

విశ్వామిత్రుని మదిలో తీయని జ్ఞాపకంగా నిలిచిపోయిన అప్సరస మేనక.
చరిత్ర పుటల్లో నిలిచిపోయిన ఒక అపురూప, అద్భుత లావణ్యరాశి.
ఆమె చేసిన త్యాగం గొప్పదో, కార్యం గొప్పదో కాలమే నిర్ణయించాలి.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



చట్టం సాహితీ లోకం 95814 19999



## నేను మా రితే నా ఊరు మారితుంది

నా అంటే నా ఇల్లు మనమంటే సమాజం
మనసుంటే మంచికి మార్గాలు సులభం
అందరినీ కలిపేదే సద్గుణ సమాజ జీవనం
ఇదే సమసమాజ స్థాపనకు మూలస్తంభం.

మనం మన దేశాన్ని గమనిస్తూ ఉండాలి
దేశం ఒక జెండా కాదు,
ఒక నినాదం కాదు,
ఒక పటంలో గీసిన గీత కూడా కాదు!

దేశం అంటే...
నేను నిలబడే తీరు,
నేను మాట్లాడే నిజం,
నేను మౌనంగా అనుసరించే సత్యం!

నేను అబద్ధం చెప్పని క్షణంలో
నా దేశం నిలబడుతుంది!
నేను ఎవరి హక్కు దోచుకోని రోజున
మన రాజ్యాంగం బలపడుతుంది!

నా చేతులు శుభ్రంగా ఉంటే
నా నేల శుభ్రంగా ఉంటుంది!
నా చూపు ధైర్యంగా ఉంటే
నా సమాజం తలెత్తి నిలబడుతుంది!

నా ఊరు చిన్నదై ఉండొచ్చు...
కాని నా బాధ్యత చిన్నది కాదు!
నా ఇంటి గుమ్మం దాటిన నిమిషం నుంచే
దేశం నన్నే చూస్తూ ఉంటుంది!

పొరుగువాడిని గౌరవించిన రోజున
సరిహద్దులు కూలిపోతాయి!
వేరే భాషను ప్రేమించిన క్షణంలో
ఐక్యత పండుగ అవుతుంది!

పని చేసే చోట నిజాయితీ ఉంటే
జెండా ఎగిరేయాల్సిన అవసరం లేదు!
చేసే పని విలువలతో ఉంటే
దేశం ముందుకు నడుస్తూనే ఉంటుంది!

భూమి కోసం కాదు...
భవిష్యత్తు కోసం నేను నిలబడాలి!
ద్వేషంతో కాదు...
వివేకంతోనే నేను ప్రశ్నించాలి!

ఈ నూతన సంవత్సరంలో నా దేశం కొసం
నేను ఒకటే మాట చెబుతున్నాను
నేను మారుతూ...
నా సమాజాన్ని మారుస్తాను!

నేను మారితే నా ఊరు మారితుంది
నా ఊరు మారితే నా దేశం మారుతుంది!
అందుకే
నేను నా దేశాన్ని
నా ఆలోచనతో
నా పనితో
నా జీవన విధానంతో
మార్చుకుంటాను.

బిటవరం శ్రీమన్నారాయణ ఎలుకుర్తి
హవేలి వరంగల్.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మరపురాని మధుర స్మృతులు

అరవై సంవత్సరాల క్రితం
అనకాపల్లి ఆమంచి వారివీధిలో
అమ్మలక్కతో కలసి అట్లతద్ది నాడు
అన్నపూర్ణ ఇంటికెళ్ళి
ఉయ్యాల ఊగడం
పాఠశాల మాని ఆనంతుగాడితో
టూరింగ్ టాకీస్ లో
జగదేకవీరుడు సినిమా కెళ్ళడం
ఆచారి మాస్టారుకి తెలిసి నడ్డిమీద వాయించడం
బాల్యపు జ్ఞాపకాలు.

ఇంటర్ లో జిల్లాలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడినై
జిల్లా కలక్టర్ చే సత్కరించబడటం
ఆనాడు నాన్న 'పుత్రోత్సాహం తండ్రికి' అని
సుమతీ శతకపద్యం చెప్పి ఆప్యాయంగా
కౌగలించుకోవడం
మరువలేని మధుర జ్ఞాపకమే

నాకు అన్నివిధాల తోడునీడగా
కష్ట సుఖాలలో కలిమిలేములలో
నేనున్నాని నాకు భరోసా ఇచ్చి
అన్నీతానై పిల్లల బాధ్యతలు నెరవేర్చిన
ఏబది ఏండ్లు కాపురం చేసిన ధర్మపత్ని
మధుర జ్ఞాపకాలు.

మీరు చదువుతో బాటు చెప్పిన నైతికవిలువలే
మా ఉన్నతికి కారణమన్న విద్యార్థులు
ఎన్నని ఏమని చెప్పను
ఏడు పదులు దాటిన వయస్సులో
ఆ మధుర స్మృతులే నా జీవిత సాఫల్యతకు సోపానాలు..!!

కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
విశాఖపట్నం



## అంతులేని జీవితపు వింత కథ

మధ్య తరగతి కుటుంబమే ఒక అంతులేని కథ,
మానవ జీవన సంఘర్షణల విషయ మగును విప్పుకథ!

మనోభావముల మధ్య హృదయమున జరిగెడి దండడి,
మనసు లోని వెతలను వెలికితీయు అలజడి!

భగవానుడు పార్థునికి రణరంగమున బోధించిన గీత,
భవ్యముగ యోచించిన పలు విషయములు తెలిపెడి అంతులేని కత!

అంతుపట్టని ప్రశ్న మానవ జీవన గమ్యము,
అంతమున సందిగ్ధతతో మనసు చేసెడి కలకలము!


అంతు లేని చరితకు ఆదిగురువు వాల్మీకీ మహర్షి,
అతనికి పిదప తెచ్చెను దానిని వేదవ్యాస మహర్షి!

ప్రేయసి కొరకు గుండె బద్దలైన పిచ్చివాని వ్యథ,
ప్రేమతో పెంచిన బిడ్డలు తరిమేసిన వృద్ధ దంపతుల కథ!

తన జీవిత మంతా దేశముకై త్యాగము చేసిన సైనికులు,
సతతము పొలము నందున పనిచేసెడి సైరికులు!

జీవితములో ఊడిగము చేసి అలసిపోయిన ఉద్యోగులు,
జీవనములో కావే వీరి వంతా అంతులేని కథలు!!


డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై



## చట్టం సాహితీ లోకం

95814 19999

### తెలుగు అక్షరాల జోరు ??



తెలుగు అక్షరాలు పువ్వులైతే --
తల్లి తలపై చల్లమను,
దండలుగా అల్లించి,
తెలుగు మాత మెడలో వెయ్యమను.

తెలుగు అక్షరాలు నవ్వులైతే --
మోములను వెలిగించి,
పెదాలను తెరిపించి,
తెలుగు వెలుగులు చల్లించు.

తెలుగు అక్షరాలు ముల్లులైతే --
వ్యతిరేకులను హెచ్చరించి,
వారి తీరును మార్చించి,
తెలుగు బాటను పట్టించు.

తెలుగు అక్షరాలు కర్రలైతే --
విన్యాసాలు చేయించి,
వినోదాలు అందించి,
తెలుగు కళలను ప్రదర్శించు.

తెలుగు అక్షరాలు నిప్పులైతే --
అవినీతి చీకట్లను కాల్చి,
ధర్మాన్ని నిలబెట్టి,
తెలుగు జ్యోతులై ప్రసరించు.

తెలుగు అక్షరాలు దీపాలైతే --
అజ్ఞాన అంధకారంలో వెలిగి,
బుద్ధి బాటలో నడిపించి,
తెలుగు ఖ్యాతిని వ్యాపించు.

తెలుగు అక్షరాలు రంగులైతే --
జీవిత చిత్రపటాలకి ప్రాణం పోసి,
నవరసాల సమ్మేళనంగా,
తెలుగోళ్ల మనసులు మురిపించు.

తెలుగు అక్షరాలు ఏరులైతే --
అనుభూతి కొండల నుంచి జారి,
భావ సాగరానికి చేరి,
తెలుగు కవితా ప్రవంతిగా ప్రవహించు.

తెలుగు అక్షరాలు వెన్నెలైతే --
నేలపై జల్లుగా కురిసి,
కలల తోటలో
తెలుగు శాంతి కుసుమాలు పూయించు.

తెలుగు అక్షరాలు కవితలైతే --
అందాలు చూపించి,
ఆనందాలు పంచి,
తెలుగు ప్రేమికుల అంతరంగాలు దోచు.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం



## చట్టం సాహితీ లోకం

95814 19999

**నేదునూరి మాట**

### క్యాన్సర్‌కు అవగాహనే ఆయుధం మనోధైర్యమే మందు

(ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా)



ప్రపంచ మానవాళి
క్యాన్సర్ మహమ్మారికి గురై
మృత్యువాత పడుతుంది

చిన్న పెద్ద పేద ధనిక తేడా
లేకుండా క్యాన్సర్ సునామీ
ప్రమాద ఘంటికలు మోగిస్తుంది
క్యాన్సర్ మనసును శరీరాన్ని
ఆత్మను దెబ్బతీస్తుంది

క్యాన్సర్ సోకిన వ్యక్తికి ఆర్థికంగా
తట్టుకునే శక్తి యుక్తులను నేర్పాలి
వ్యాధి నిర్ధారణ చికిత్సపై
అవగాహన పెంచాలి

కుటుంబం సమాజం
వైద్యులు క్యాన్సర్ రోగులకు
ప్రతి దశలో జయిస్తాను అనే
మనోనిబ్బరం కలిగించాలి

సకాలంలో సరైన కౌన్సెలింగ్ తో
రోగి మనసు శరీరం ఆత్మ కోలుకునే
సలహాలు సూచనలు నేర్పరి తనం
వున్న వైద్యులే అసలైన ఆయుధం

రోగిలో చికిత్స అవగాహన
ఆధునిక వైద్య పరిజ్ఞానం
చికిత్సా సామర్థ్యం సమాచార
ప్రసార నైపణ్య ప్రతిభ సామర్థ్యాలు
వున్న వైద్యుల సేవలతో
క్యాన్సర్ పై పోరాడే ఆత్మబలం
పెంచాలి

వాడుక భాషలో చికిత్స
పద్ధతులను బోధించాలి
క్యాన్సర్ రోగికి సహాను భూతి
కారుణ్య భావనతోవైద్య
సేవలు అందించాలి

పొగాకు మద్యపానం గుట్కా
ఖైనీ ధూమపానం వద్దు
సమతుల ఆహారమే ముద్దు
నిత్య వ్యాయామం యోగ
ధ్యానం సరైన జీవన శైలియే
హద్దు

ప్రకృతి యునాని దేశీయ వైద్య
విధానాలు అందుబాటులోకి
తేవాలి క్యాన్సర్ రోగుల
మనోభావాలను బట్టి
సమయం కేటాయించే వైద్య
సేవల అందుబాటు

2026 సం" క్యాన్సర్ దినోత్సవ
థీమ్ యునైటెడ్ బై యూనిక్
లక్ష్య సాధనకు ఆరోగ్య సేవల
విస్తృతి జీవనశైలిలో మార్పులు
ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి

క్యాన్సర్ రోగుల్లో కుంగుబాటు
దూరమై జీవితంపై ఆశ
చిగురిస్తుంది స్వాంతన సొంతమై
స్వస్థత చేకూరి కుంగుబాటు
దూరమౌతుంది

క్యాన్సర్ ముందస్తు గుర్తింపే
అసలైన ఆయుధం
మనోనిబ్బరమే క్యాన్సర్
మహమ్మారికి మందు
క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలే
ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

నేదునూరి కనకయ్య
(కళ్యాణ్)
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరమ్
ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్
కరీంనగర్
9440245771




# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్



గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ? ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్ధానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.

# శరవేగంగా వారణాసి మూవీ షూటింగ్

### రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్ల క్యూ అంటూ వార్తలు

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయి దాటి పాన్ వరల్డ్ రేంజ్‌కి దూసుకువెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా హాలివుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ హీరో పృధ్వి రాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో మహేశ్ బాబు-ప్రియాంక చోప్రాపై కొన్ని కీలక సన్నివేశాలను




చిత్రీకరిస్తున్నట్లు టాక్. ఈ షెడ్యూల్ క్లోజ్ అయిన వెంటనే, చిత్ర బృందం జార్జియా వెళ్లడానికి రడీ అవుతుందని సమాచారం. ఇదే




టైంలో ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్లు క్యూ కడుతున్నారని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏపీ, తూర్పు గోదావరి ఏరియాకు రూ.18 కోట్ల ఆఫర్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నిజానికి ఈ రేంజ్‌లో భారీ ఆఫర్లు వచ్చినా తక్షణమే బిజినెస్ స్టార్ట్ చేసేందుకు జక్కన్న టీమ్ ఆసక్తిగా లేదని సమాచారం. ఎందుకంటే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ తరహాలోనే వారణాసి మూవీ విషయంలో కూడా రాజమౌళి స్ట్రాటజీ ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అందుకే వారణాసి సినిమా పూర్తయ్యాకే పూర్తి స్థాయి మార్కెట్ వ్యూహంతో డిస్ట్రిబ్యూషన్‌కు వెళ్లాలని రాజమౌళి టీం ప్లాన్ అని చెబుతున్నారు.

# పీఆర్‌పై పెద్దగా ఆధారపడను: రకుల్ ప్రీత్ సింగ్



బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై, కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు. 'పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదని అన్నారు.

ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.

# రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు: మాధవన్



ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్ ÷ప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు. 'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.

# కొలంబోలో అడుగుపెట్టిన పాకిస్తాన్ టీమ్

**వివాదాల మధ్యే శ్రీలంకకు పాకిస్తాన్ జట్టు**

**ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తొలి మ్యాచ్**



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026 కోసం పాకిస్తాన్ జట్టు కొలంబో చేరుకుంది. అయితే, భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్ ఆర్థికంగా నష్టపోవడంతో పాటు టోర్నీ ఆదాయంపై కూడా ప్రభావం పడనుంది. మాజీ ఆటగాళ్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, ఐసీసీ పునరాలోచించాలని సూచించింది. ఫిబ్రవరి 15న అసలు ఏం జరుగుతుందో చూడాలి!ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు పాకిస్తాన్ జట్టు శ్రీలంక రాజధాని కొలంబోకు చేరుకుంది. భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే అంశంపై కొనసాగుతున్న వివాదాల మధ్యే పాకిస్తాన్ జట్టు శ్రీలంకకు రావడం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలో ఉన్న 15 మంది సభ్యుల పాకిస్తాన్ జట్టు సోమవారం కొలంబో చేరుకుంది. భారత జట్టుతో ఫిబ్రవరి 15న జరగాల్సిన మ్యాచ్‌లో పాల్గొనవద్దని పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, ఈ నిర్ణయం చుట్టూ పెద్ద ఎత్తున వివాదం నెలకొంది.టోర్నీకి ముందు సన్నాహాలపై ప్రస్తుతం పాకిస్తాన్ జట్టు దృష్టి సారించింది. మంగళవారం ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చిన జట్టు, బుధవారం ఐర్లాండ్‌తో జరిగే ఏకైక వార్మప్ మ్యాచ్‌లో పాల్గొననుంది. ఈ మ్యాచ్ సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో జరగనుంది. ఇదే మైదానం గ్రూప్-ఏలో పాకిస్తాన్ ఆడే మూడు మ్యాచ్‌లకు వేదిక కానుంది.గ్రూప్-ఏలో పాకిస్తాన్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా జట్లు ఉన్నాయి. పాకిస్తాన్ ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే భారత్ మ్యాచ్ బాయ్‌కాట్ అంశంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో చిక్కుకుంది. ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని ఐసీసీ ఇప్పటికే సూచించినట్లు సమాచారం. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్తాన్ భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐసీసీ హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.భారత్--పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే టోర్నీ ఆదాయంపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది. ప్రసార హక్కుల సంస్థ జియోస్టార్ ఇప్పటికే తమ ఒప్పందంపై పునర్విమర్శ కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మ్యాచ్ లేకపోతే ప్రకటనల ద్వారా రూ.200 నుంచి రూ.250 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 సెకన్ల ప్రకటనకు రూ.40 లక్షల వరకు వసూలు చేసే స్థాయిలో ఈ మ్యాచ్‌కు ఆదరణ ఉంది.మాజీ కెప్టెన్లు షాహిద్ అఫ్రిది, మహమ్మద్ యూసుఫ్, రషీద్ లతీఫ్, మొయిన్ ఖాన్, సర్ఫరాజ్ అహ్మద్, మొహ్సిన్ ఖాన్ లాంటి పలువురు మాజీ క్రికెటర్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టోర్నీ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుండటంతో, పాకిస్తాన్ తుది నిర్ణయం ఏవిధంగా ఉంటుందన్నది అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# చట్టం స్పోర్ట్స్

# తారాజువ్వలా ఇషాన్ కిషన్

**గత 4 మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టిన ఇషాన్**

**టి20 ప్రపంచకప్‌లో ఓపెనర్‌గా బరిలోకి!?**

**అభిషేక్ తో ఇన్నింగ్స్ ప్రారంభించే చాన్స్**

టి20 ప్రపంచకప్ 2026 వచ్చే శనివారం ఆరంభం కానుంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈసారి మెగా టోర్నీలో పాల్గొనే జట్ల సంఖ్య పెరిగింది. మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. భారత్ గ్రూప్ 'ఏ'లో ఉంది. ఇదే గ్రూప్‌లో నెదర్లాండ్స్, నమీబియా, అమెరికా, పాకిస్తాన్ జట్లు కూడా ఉన్నాయి. ఈ టి20 ప్రపంచకప్ జట్టులో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో భారత జట్టు బరిలోకి దిగుతోంది. 2007లో టి20 ప్రపంచకప్ మొదటిసారి జరగ్గా.. టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఇక ఆ తర్వాత 2024లో టి20 ప్రపంచకప్ నెగ్గింది. ప్రస్తుతం భారత జట్టు పటిష్టంగా ఉంది. టి20 ప్రపంచకప్ ముందు ఒక బ్యాటర్ ప్రత్యర్థులను వణికిస్తున్నాడు. ఇటీవలె న్యూజిలాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌లో ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ రెచ్చిపోయాడు. తిలక్ వర్మ గాయం కారణంగా ఆ సిరీస్‌కు దూరమయ్యాడు. ఫలితంగా భారత జట్టుకు దూరమయ్యాడు. దాంతో అతడి స్థానంలో ఇషాన్ కిషన్ తుది జట్టులోకి వచ్చాడు. మొత్తం 4 మ్యాచ్‌ల్లోనూ అదరగొట్టాడు. ఒక సెంచరీ.. మరో అర్ధ సెంచరీ బాదాడు.ఇక అదే సమయంలో సంజూ సామ్సన్ పేలవ ప్రదర్శన చేశాడు. ఫలితంగా ఫిబ్రవరి 7 నుంచి ఆరంభమయ్యే టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఓపెనర్‌గా ఇషాన్ కిషన్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు సూపర్ ఫామ్‌లో ఉండటంతో టీమ్ మేనేజ్‌మెంట్ అతడిపై నమ్మకం ఉంచింది. ఇప్పటికే అభిషేక్ శర్మ రూపంలో టీమిండియాకు పవర్ ఫుల్ ఓపెనర్ ఉన్నాడు. అతడికి ఇషాన్ తోడైతే ప్రపంచకప్‌లో టీమిండియాను ఆపడం ఎవరి తరం కాదు. 2023లో ఇషాన్ కిషన్ తారాజువ్వలా దూసుకొచ్చాడు. ఆ ఏడాది జరిగిన ఆసియా కప్‌లో అదరగొట్టాడు. దాంతో వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యాడు. అయితే అతడికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశాలు రాలేదు. అనంతరం అతడు తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వల్ల రెండేళ్లపాటు ఆటకు దూరమయ్యాడు. అయితే 2025 నుంచి అతడి ఆటతీరు మారింది.గతేడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సంచరీల మీద సెంచరీలు బాదాడు. తన జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అనంతరం జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కూడా రాణించాడు. ఫలితంగా అతడికి బీసీసీఐ నుంచి పిలుపొచ్చింది. బ్యాకప్ వికెట్ కీపర్‌తో పాటు బ్యాకప్ ఓపెనర్‌గా అతడిని తీసుకున్నారు.ఇక కివీస్‌తో జరిగిన టి20 సిరీస్‌లో సంజూ సామ్సన్ విఫలం కావడం.. ఇషాన్ కిషన్ రెచ్చిపోవడంతో టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్ సమీకరణాలు మారిపోయాయి. టి20 ప్రపంచకప్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు.



# ద్రవిడ్ సేన ముందు గంభీర్ టీమ్ జుజుబీ

**టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ప్రారంభానికి ముందు టీమిండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గత టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన భారత జట్టుతో పోల్చితే ప్రస్తుత టీమ్ బలంగా ఉన్నప్పటికీ, చాలా విషయాల్లో వెనుకంజలో ఉందన్నాడు. రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలోని రోహిత్ సేన.. ప్రస్తుత గంభీర్ పర్యవేక్షణలో సూర్య టీమ్ కంటే గొప్పదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీలో రోహిత్ శర్మ సారథ్యంలో భారత జట్టు విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో విజయం సాధించిన భారత్ రెండో టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను ముద్దాడింది. కీలకమైన సమయాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా అనుభవం భారత విజయానికి కలిసొచ్చింది.ఈ విజయానంతరం ఈ ముగ్గురు ఆటగాళ్లు అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికారు. దాంతో భారత టీ20 క్రికెట్‌లో ఒక శకం ముగిసింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో మరో జట్టు రెడీ అయ్యింది. గత రెండేళ్లలో 9 ద్వైపాక్షిక సిరీస్‌లను సూర్యసేన గెలిచి హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. తాజాగా అధికారిక బ్రాడ్‌కాస్టర్ షోలో మాట్లాడిన అనిల్ కుంబ్లే.. రోహిత్ సేన గొప్పదని అభిప్రాయపడ్డాడు. 'అనుభవం గురించి మాట్లాడితే టీమిండియా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను కోల్పోయింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించారు. జట్టు సమతూకం గురించి మాట్లాడితే సూర్యసేన బలంగా ఉంది. ఎందుకంటే ఈ జట్టులో చాలా బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. బ్యాటింగ్‌లో దూకుడైన అప్రోచ్‌తో భీకరంగా కనిపిస్తోంది. అయితే ఈ టోర్నీ సవాల్‌గా ఉంటుంది. 2024లో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. ఈ జట్టు కంటే రోహిత్ సేన 10 శాతం ముందుందని చెబుతాను. 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్ తీవ్ర ఒత్తిడిలో మెరుగైన ప్రదర్శన కనబర్చారు. తాజా టోర్నీలో అలాంటి ప్రదర్శనలు రిపీట్ కావాలి. సూర్య ఫామ్‌లో ఉండటం ముఖ్యం. క్లిష్టపరిస్థితుల్లో అతను రాణిస్తేనే భారత్ గెలుస్తుందని గ్రహించాలి.'అని అనిల్ కుంబ్లే చెప్పుకొచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి రంగం సిద్ధమైంది. ఆదివారం( ఫిబ్రవరి 7) ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తమ క్యాంపైన్‌ను మెదలు పెట్టనుంది. ఫిబ్రవరి 7న అమెరికాతో, ఫిబ్రవరి 12న నమీబియాతో, ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో, ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో భారత్ తమ లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. అయితే భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాంతో భారత్, పాక్ మ్యాచ్ జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఐసీసీ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. పాక్ ఆడకపోతే భారత్‌కు 2 పాయింట్స్ ఉచితంగా లభించనున్నాయి. కానీ రూ.4500 కోట్ల వ్యాపారం దెబ్బతిననుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా రూ.348 కోట్లు నష్టపోనుంది.

# ఆలస్యంగా శ్రీలంక స్క్వాడ్ ప్రకటన..

**ధనుంజయ డిసిల్వాకు ఉద్వాసన**

**కమిందు మెండిస్‌కు అవకాశం**



ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026 కోసం శ్రీలంక జట్టు కీలక మార్పులతో సిద్ధమైంది. కమిందు మెండిస్‌కు చోటు దక్కితే, ధనంజయ డిసిల్వాకు మొండి చేయి చూపారు. అనుభవం, నిలకడపై నమ్మకంతో కమిందును తీసుకున్నారు. శనక కెప్టెన్‌గా, నిస్సాంక, కుశాల్ మెండిస్ వంటి బ్యాట్స్‌మెన్‌లతో జట్టు బలంగా కనిపిస్తోంది. యువ ఆటగాడు పవన్ రత్నాయకేపై అంచనాలున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి టీ 20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది.టీ20 వరల్డ్‌కప్ 2026కి ముందు శ్రీలంక జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జట్ల కంటే ఆలస్యంగా స్క్వాడ్‌ను ప్రకటించిన శ్రీలంక.. జట్టులోకి కమిందు మెండిస్‌ను మళ్లీ తీసుకుంటూ, కీలక ఆటగాడు ధనంజయ డిసిల్వాను తప్పించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది.ఇటీవల కాలంలో టీ20 ఫార్మాట్‌లో కమిందు మెండిస్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా సెలెక్టర్లు అతని అనుభవం, మధ్యవరుసలో నిలకడగా ఆడే సామర్థ్యంపై నమ్మకం పెట్టుకున్నారు. ఇప్పటివరకు 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 540 పరుగులు చేసిన కమిందు, ఈసారి వరల్డ్‌కప్‌లో కీలక పాత్ర పోషిస్తాడని జట్టు యాజమాన్యం భావిస్తోంది.మరోవైపు ధనంజయ డిసిల్వా ఇటీవల సిరీస్‌ల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఈ ఏడాది మూడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 43 పరుగులు మాత్రమే చేయడంతో పాటు ఒకే ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టాడు. ఈ కారణంతోనే సెలెక్టర్లు అతన్ని జట్టులోకి తీసుకోకుండా, మరింత స్థిరమైన ఆటగాళ్లపై దృష్టి పెట్టారు.ఈ టోర్నమెంట్‌లో శ్రీలంక జట్టుకు డాసున్ శనక కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. అతని ఆల్‌రౌండర్ ప్రదర్శన, నాయకత్వం జట్టుకు కీలకంగా మారనుంది. బ్యాటింగ్ విభాగంలో పాతుమ్ నిస్సాంక, కుశాల్ మెండిస్, చరిత అసలంక, కుశాల్ పెరెరా వంటి అనుభవజ్ఞులు ఉండటంతో జట్టు బలంగా కనిపిస్తోంది.యువ ఆటగాడు పవన్ రత్నాయకే కూడా ఈసారి జట్టులో చోటు సంపాదించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో అతను చేసిన శతకం, టీ20లో వేగంగా చేసిన పరుగులు సెలెక్టర్లను ఆకట్టుకున్నాయి. భవిష్యత్తు స్టార్‌గా అతనిపై అంచనాలు పెరిగాయి. బౌలింగ్ విభాగంలో వనిందు హసరంగ, మహీష్ తీక్షణ స్పిన్ దళానికి నాయకత్వం వహిస్తుండగా, పేస్ విభాగంలో దుష్మంత చమీర, మతీష పథిరాన కీలక పాత్ర పోషించనున్నారు. అయితే ప్రమోద్ మదుషన్, నువాన్ తుషారా, బినుర ఫెర్నాండోలకు ఈసారి జట్టులో అవకాశం దక్కలేదు.గ్రూప్ బీలో ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమాన్, జింబాబ్వే జట్లతో కలిసి శ్రీలంక పోటీ పడనుంది. కొలంబో, పల్లెకెలే వేదికలపై మ్యాచ్‌లు జరగనున్నాయి. సహ ఆతిథ్య దేశంగా బరిలోకి దిగుతున్న శ్రీలంక, హోం గ్రౌండ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకొని మరోసారి ట్రోఫీ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2014లో భారత్‌పై గెలిచి టైటిల్ గెలిచిన జ్ఞాపకాలను అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు.

**శ్రీలంక జట్టు**

డాసున్ శనక (కెప్టెన్), పాతుమ్ నిస్సాంక, కమిల్ మిశారా, కుశాల్ మెండిస్, కుశాల్ పెరెరా, చరిత అసలంక, కమిందు మెండిస్, జనిత్ లియానగే, పవన్ రత్నాయకే, దునిత్ వెల్లాలగే, వనిందు హసరంగ, మహీష్ తీక్షణ, దుష్మంత చమీర, మతీష పథిరాన, ఇషాన్ మలింగా.

# భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నా..

**పాండ్యా, అర్షదీప్ సింగ్ కీలక పాత్ర పోషిస్తారు**

**భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి**

2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ గెలుపు అవకాశాలపై రోహిత్ శర్మ కీలక విషయాలు మాట్లాడారు. హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ కీలక పాత్ర పోషిస్తారని, వారి ఆల్ రౌండ్ నైపుణ్యం, డెత్ ఓవర్ల బౌలింగ్‌కు ప్రాధాన్యతనిచ్చారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి సవాల్‌గా మారతారని, వికెట్ తీసే బౌలర్లకే తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా గెలుపు అవకాశాలపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మెగా టోర్నీలో భారత్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. జట్టులో హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ పాత్ర అత్యంత కీలకమని రోహిత్ నొక్కి చెప్పారు. ముఖ్యంగా హార్దిక్ పాండ్యా అందించే ఆల్ రౌండ్ బ్యాలెన్స్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు పెద్ద ఊరటనిస్తుందని తెలిపారు. అర్షదీప్ సింగ్ డెత్ ఓవర్లలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాడని, 2024 ఫైనల్‌లో అతని ప్రదర్శనను ప్రశంసించారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి సవాల్‌గా మారతారని పేర్కొన్న రోహిత్.. మంచు ప్రభావం వల్ల ముగ్గురు స్పిన్నర్లతో ఆడటం రిస్క్ అని హెచ్చరించారు. వికెట్ తీయగలిగే బౌలర్లకే తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో కుల్దీప్ యాదవ్‌పై సరదాగా వ్యాఖ్యానిస్తూ, "గల్లీ క్రికెటర్‌లా ప్రతి బంతికి అప్పీల్ చేయొద్దు, రివ్యూల విషయంలో నేను కుల్దీప్‌ని నమ్మను" అని చమత్కరించారు.



ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్న ఈ టోర్నీలో భారత జట్టు విజయం సాధించాలని రోహిత్ ధీమా వ్యక్తం చేశారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999